



# టోపీల వ్యాపారి

బషీర్ వృత్తి టోపీల వ్యాపారం.

వాళ్ళ నాన్న కూడా టోపీలమ్మేవాడు. వాళ్ల తాతా అదే పని. బషీర్ ఈ పనిలో మెళకువల్ని, అందరిలాగే, తన తండ్రినుండి పుణికి పుచ్చుకున్నాడు.

బషీర్ కు దుకాణం లేదు. అతను ఇల్లిల్లూ తిరిగి టోపీలమ్మేవాడు. టోపీలను చక్కగా మడిచి, దొంతరలుగా పేర్చి, గట్టి బట్టతో కట్టి తలపై పెట్టుకొని, ఊరూరా తిరిగి అమ్ముకునేవాడు.

ఒక రోజున బషీర్ తలమీద బరువైన టోపీల మూటతో పోతున్నాడు, ఓ దారి వెంబడి. అప్పటికే అతను రెండు గ్రామాలు తిరిగి బాగా అలసిపోయి ఉన్నాడు. ఎండాకాలం. మధ్యాహ్నపు ఎండ దహించి వేస్తున్నది.



అతను ఊరికి దూరంగా, ఓ చెట్టుకింద ఆగి, తలమీది మూటను దించి, భార్య ఇచ్చిన భోజనపు డబ్బా తెరచి తృప్తిగా తిని, ఓ కునుకు తీశాడు. అలసిపోయి ఉన్నాడేమో బలంగా నిద్రపట్టింది. కళ్లు తెరచి చూసుకునేటప్పటికి, తన టోపీల మూట విప్పదీసి ఉన్నది. బట్ట పూర్తిగా నేల మీద పరచి ఉన్నది. టోపీలన్నీ మాయం!

బషీర్ కంగారుగా అన్ని దిక్కులా వెతికాడు. చివరికి అతనికి తలపై టోపీ పెట్టుకొని కులుకుతున్న కోతి ఒకటి కనబడింది. తేరుకున్న బషీర్ తలెత్తి పైకి చూస్తే చెట్టు నిండా కోతులు! ప్రతికోతి తలపైనా తన టోపీనే!





సోము: నేను నా సొంత కాళ్లపై నిలబడగలిగినప్పుడు పెళ్లి చేసుకుంటాను.

కుమారి: మరి నువ్విప్పుడు నీ కాళ్ల మీదే కదా నిలబడి ఉన్నావు!

రగ్గులోని నాన్న

పక్కింటావిడ: ఒరేయ్ అబ్బాయీ! ఏంట్రా మీ ఇంట్లో నుండి అంత పెద్దగా శబ్దం వస్తోంది?

అబ్బాయి: లోపల మా అమ్మ రగ్గును ఉతుకుతోందండీ

పక్కింటావిడ: రగ్గును ఉతికితే అంతగా శబ్దం రాదే!

అబ్బాయి: రగ్గులో మా నాన్న కూడా ఉన్నాడుకదండీ! అందుకే ఆ శబ్దం.

ఉభయచరం

ఉపాధ్యాయుడు: ఒరేయ్ వంశీ! నీళ్లలో ఉండే రెండు జంతువుల పేర్లు చెప్పరా

వంశీ: ఒకటి చేప సార్..రెండు "క" సార్.

ఉపాధ్యాయుడు: "క" ఏమిటిరా?

వంశీ: క అంటే కప్ప సార్. అది ఎప్పుడూ నీళ్ల లోనే ఉండకుండా కొన్నిసార్లు భూమి మీదికి కూడా వస్తుంటుంది కదండీ! అందుకని సగమే చెప్పాను సార్!

గోపి: ఒరేయ్ హరీ! నువ్వు పొయ్యే కాలం దగ్గరపడిందిరా!
హరి: ఆ!.. ఏంట్రా అలా అంటున్నావు!
గోపి: అవునురా. ఇప్పుడు సమయం ఐదు గంటలవుతోంది. నువ్విక ఇంటికి పోవాలిగా మరి!!

లాస్ట్ సీన్
డైరెక్టర్: ఈ సీన్ లో నువ్వు పది అంతస్థుల బిల్డింగ్ మీద నుండి దూకాలి.
హీరో: వామ్మో! అంత పైనుండీ దూకితే నేనుంటానా?
డైరెక్టర్: ఉండకున్నా ఫరవాలేదు. సినిమాలో ఇదే లాస్ట్‌సీన్.

భార్య పెళ్లి
ఉద్యోగి: సార్! పెళ్లికి నాకొక వారం రోజులు సెలవు కావాలి సార్.
ఆఫీసరు: ఇంతకీ పెళ్లెవరిదయ్యా?
ఉద్యోగి: నాకు కాబోయే భార్యది సార్!

ఐదు క్రూర జంతువులు
గురువుగారు: ఒరేయ్ రాజూ! ఏవైనా ఐదు క్రూరజంతువుల పేర్లు చెప్పరా
రాజు: మూడు పులులు, రెండు సింహాలు సార్!

సొంత కాళ్లు
కుమారి: సోమూ! నువ్వెప్పుడు పెళ్లి చేసుకుంటావ్?





బషీర్ కు కళ్ల నీళ్లు వచ్చాయి. కోతులు తనకు టోపీల్ని తిరిగి ఇచ్చే ప్రసక్తే లేదు. వాటికి చిక్కిన టోపీలు పోయినట్లే. తన వ్యాపారం సర్వం ఈ నాటితో సరి. ఇంత పెద్ద దెబ్బను తట్టుకునేంత స్తోమతు తనకు లేదు.

అయినా ఏదో ప్రయత్నం చెయ్యాలి గనక, అతను పైకి చూస్తూ అన్నాడు. " అయ్యా, కోతి సోదరులారా, కొంచెం దయ చూపండి. నా టోపీలు నాకు తిరిగి ఇచ్చెయ్యండి. నేను నాశనమైపోతే మీకు ప్రత్యేకంగా ఏమీ సంతోషం కలగదు గదా! అందుకని, ఇచ్చెయ్యండి. దయచేసి ఇవ్వండి. దయచేసి" అని.

కోతులు అతను చెప్పినదాన్ని శ్రద్ధగా విన్నై. కానీ ఏమీ చెయ్యలేదు.

బషీర్ కి కోపం వచ్చింది. ఇక కోతుల్ని తిట్టడం మొదలెట్టాడు. "పిచ్చి కోతుల్లారా! టోపీలు పెట్టుకుంటే మీరు మరింత వికారంగా కనబడుతున్నారు. మర్యాదగా టోపీల్ని పడేస్తారా, లేకపోతే మిమ్మలనందర్నీ చంపెయ్యమంటారా?" అని చిందులు వేశాడు.

కోతులు వెకిలిగా నవ్వాయి.

బషీర్ కి నిజంగా కోపం వచ్చింది. ఒక కట్టెపుల్ల తీసుకొని , దాన్ని తీవ్రంగా ఊపడం మొదలెట్టాడు. దాని వల్ల కూడా పని జరగలేదు.

కోతులకది వినోదంగా అనిపించింది. అవి కూడా చిన్న పుల్లల్ని తుంచి

బషీర్ ని బెదిరించటం మొదలెట్టాయి. ఎలాగూ కట్టెపుల్లలకి అందనంత దూరంలో ఉన్నామని వాటికి తెలుసు!

బషీర్ ముఖం కోపంతో ఎర్రబారింది. అతను నేలమీది నుండి రాళ్లు ఏరి, కనబడిన కోతిమీదికల్లా విసరటం మొదలుపెట్టాడు. కానీ అవి రాళ్లకు అందకుండా తప్పించుకుంటున్నాయి. విసిరీ విసిరీ బషీరే అలసిపోయాడు తప్పిస్తే, ఒక్క టోపీ కూడా కిందికి రాలేదు.

కోతులకు ఇంకా సంతోషమైంది. అవి కొమ్మ నుండీ కొమ్మకు దూకుతూ 'గుర్ గుర్' మనటం మొదలెట్టాయి ఆటగా.

బషీర్ అలసిపోయాడు - శారీరకంగాను, మానసికంగా కూడాను. రెండు చేతుల్తోటీ తల పట్టుకుని నేలపైనే చతికిలబడ్డాడు. ఏం చేయాలో పాలుపోలేదు అతనికి. కొంచెంసేపు కదలకుండా కూర్చున్న తరువాత అతను కొద్దిగా సమాధానపడ్డాడు. క్షణకాలం పాటు, తను మోస్తున్న ఆర్థిక భారాన్ని మరిచిపోగల్గాడు.

నిటారుగా నిలబడి, తన నెత్తి మీదున్న టోపీని తీసి చేతిలో పట్టుకొని, "మీరు వినరు కదూ? అయితే తీసుకోండి, దీన్ని కూడా- ఈ ఒక్కటీ నాకెందుకు?" అని, దాన్నీ నేల మీద పడేశాడు- నిరాశగా.

అతన్నే గమనిస్తున్న కోతులన్నీ- ..అలాగే చేశాయి!! -తమ నెత్తి మీదున్న టోపీల్ని తీసి అవికూడా నేల మీదికి గిరాటేశాయి. వివిధ





# జోకులు

సేకరణ:

1) బి. కిరణ్ కుమార్, వెన్నెల బాలల సంఘం, సుబ్బరాయని పల్లి

2) శ్రీనాథ్

3) కుమారి

4) రమణమ్మ

రెండుసార్లు

శ్రీను: నేను ఇవాళ చనిపోదామనుకున్నానురా...

రవి:ఎలా చనిపోదామనుకున్నావురా శ్రీనూ?

శ్రీను: పది అంతస్థుల మేడ మీదనుండి దూకి చద్దామనుకున్నా!

రవి: అసలు మన ఊళ్లో పది అంతస్థుల మేడ లేదుకదరా?

శ్రీను: ఐదంతస్తులదుంది కదరా! రెండు సార్లు దూకితే పది అంతస్థులు అవుతాయి!

చీమలు పట్టని చోటు

అమ్మ: బాబూ రవీ! ఈ స్వీట్లన్నీ చీమలు రానిచోట పెట్టరా..

(కాసేపటి తరువాత..)

అమ్మ: రవీ! స్వీట్లెక్కడ పెట్టావురా?

రవి: చీమలు పట్టకుండా ఉంటాయని నా కడుపులో దాచేశానమ్మా!

పొయ్యే కాలం

# వానదేవుడు

వానదేవుడొచ్చినాడు గానం: టి.పవన్, మూడవ తరగతి, టింబక్టు బడి, అనంతపురం జిల్లా



వానదేవుడొచ్చినాడు వాసుదేవా
చెరువులన్ని నిండినాయి చెన్నకేశవా
మడులన్ని దున్నినాము మల్లికార్జునా
ఎరువంతా వేసినాము ఎర్రిస్వామీ
వరినాట్లు వేసినాము వరదరాజా
వరిపంట బాగొచ్చె వన్నూరప్పా
కరువులే పోయినాయి కాశినాథా
కేరింతలు కొట్టినారు బాలలంతా





రకాల టోపీలు - రంగురంగుల టోపీలు - చిన్నవి, పెద్దవి- టోపీలతో నేలంతా నిండిపోయింది! బషీర్ నోట మాట రాక నిశ్చేష్టుడై నిలబడిపోయాడు.

తేరుకోగానే అతను టోపీలన్నీ ఏరుకొని తిరిగి మూటగట్టుకున్నాడు. " నేనేం చేయాలో నాకు తెలుసని నేను అనుకున్నంత కాలమూ నాకేమీ తెలీలేదు. కానీ నాకేమీ తెలీదన్నపుడు, నాకు తెలిసి వచ్చింది!" అనుకుంటూ. (మీకేమన్నా తెల్సిందా?)

ఈ కథ పిల్లలందరికీ తెల్సిందే అయినా దాన్ని ఈ రీతిగా చెప్పిన ఘనత శ్రీ పర్తాప్ అగర్వాల్ గారిది. వారికి అనేకానేక ధన్యవాదాలు. పర్తాప్ గారు గుర్తుచేసుకున్న కథల్లో కొన్నింటిని ఈ మాసంనుండీ కొత్తపల్లి పత్రికలో అనువాద రచనలుగా ప్రచురిస్తున్నాం. ఇవి మనందర్నీ అలరించటంతోపాటు సుసంపన్నమైన తెలుగు సాహిత్యానికి ఇంకొన్ని వన్నెలు అద్దుతాయని ఆశిద్దాం.

మీ-

కొత్తపల్లి బృందం.

# చతుర రంగం

రచన: చంద్రశేఖర్, ఎనిమిదో తరగతి, ప్రకృతిబడి, చెన్నే కొత్తపల్లి, అనంతపురం జిల్లా.

పూర్వం భారతదేశం రెండు రాజ్యాలుగా ఉండేదట. రెండు రాజ్యాలకూ ఇద్దరు రాజులు. ఉత్తర భారతాన్ని ఒకరూ, దక్షిణ భారతాన్ని మరొకరూ పాలించేవారు. గుణ సంపన్నులయిన ఆ రాజులు ఇద్దరూ కూడా ప్రజల్ని కన్నబిడ్డల్లా చూసుకొనేవారు. వాళ్లిద్దరూ మంచి స్నేహితులు; ఇద్దరి అభిరుచులు కూడా దాదాపు ఒకేలా ఉండేవి. కానీ వారికో తీరని లోటు- ఇద్దరికీ విపరీతమైన యుద్ధ కాంక్ష ఉండేది- కానీ రక్తపాతమంటే అయిష్టం! మరెలా? అందుకని వాళ్లు ఆ కోరికను ఎలాగోలా నిగ్రహించిపెట్టారు.

కాలం గడిచింది. రాజులిద్దరూ ముసలివాళ్లయ్యారు. ఇక రాజ్యపు బాధ్యతల్ని తమ వారసులకు అప్పగించి, కొంత కాలం పాటు అడవుల్లో గడపాలని నిశ్చయించుకున్నారు.

అనుకున్నదే తడవు పనులన్నీ చకచకా జరిగిపోయాయి. వారసులకు పట్టంకట్టి, అడవులకి వెళ్ళి, ఇద్దరూ హరినామ జపం మొదలుపెట్టారు. జపం నియమ నిష్ఠలతో చాలా కాలం కొనసాగింది. ఇక ఆ శ్రీహరికి ప్రత్యక్షం అవ్వక తప్పలేదు. వాళ్లిద్దరిముందూ





# తెలుగుదేశపు

గానం: అంజలి మరియు శిరీష సమూహం, ప్రకృతిబడి, చెన్నే కొత్తపల్లి, అనంతపురం జిల్లా



తెలుగుదేశపు తెలుగు పిల్లలు
తెలుగు వెలుగులమండి
తెలుగు బాలురు తెలుగు పాపలు
తెలుగు సొమ్ములమండి

తెలుగు తోటలు తెలుగు బాటలు
తిరుగుచు కనరండీ
తెలుగు సీమల ఆట పాటలు
తెలియగ వినరండి
తెలియగ వినరండి
తెలియగ వినరండి

తలతల మెరిసే తారలూ-చల్లని మబ్బుల బారులూ
అన్నీ ఉన్న ఈ లోకం-అందమైన ఒక నాకం

ధాన్యమునిచ్చే పొలాలు-దాహము తీర్చే జలాలు
పొలాలు దున్నే హలాలు-పలు రకంబుల ఫలాలు
అన్నీ ఉన్న ఈ లోకం-అందమైన ఒక నాకం

అడవిన తిరిగే మృగాలు -అంతట ఎగిరే ఖగాలు
చోద్యమైన కీటకాలు-చూడ చూడ పలు రకాలు
ఎన్నో ఉన్న ఈ లోకం-ఎన్నదగిన ఒక నాకం

దేవుని కోసం గుళ్లూ-దూరము పోవగ బళ్లూ
అందాలొలికే ఇళ్లూ-అన్నీ చూడగ కళ్లూ
అమరిఉన్న ఈ లోకం-అందమైన ఒక నాకం
అన్నీ ఉన్న ఈ లోకం-అందమైన ఒక నాకం
అందమైన ఒక నాకం





నిలబడి `ఏం కావాలో కోరుకొమ్మ'న్నాడు స్వామి. రాజులిద్దరూ తమ కోరికను చెప్పుకున్నారు: 'మేము నిరంతరంగా యుద్ధం చేసుకోవాలనుకుంటున్నాం. కానీ మా యుద్ధం వల్ల ఎటువంటి వినాశనమూ జరగకూడదు' అని కూడా విన్నవించుకున్నారు.



`సరే'నన్నాడు చిద్విలాసమూర్తి శ్రీహరి. "ఇక మీదట మీరిద్దరూ, మీ పరివారం కొందరూ- నిరంతరం యుద్ధం చేసుకోండి; ఎలాంటి రక్తపాతాలూ చోటుచేసుకోవు. మీ ఈ పోరు మీకేకాక, అనేకులకు సత్కాలక్షేపమై, లోకరంజకమై శోభిల్లగలదు" అని, హరి అంతర్థానమయ్యాడు. ఉత్తరం రాజు ఒకవైపున, దక్షిణం రాజు

మరొకవైపున తమ సైన్యాలను మోహరింపజేసుకొని యుద్ధం మొదలుపెట్టారు.

ఎండలెక్కువైన దక్షిణ భారతంలో ఉండీ ఉండి కొందరు నల్లగా అయితే, ఉత్తరాన నదీ తీరాల్లోను, చల్లని ప్రదేశాల్లోను ఉండి కొందరు తెల్లబడ్డారు..

అలా మొదలైందన్నమాట, చదరంగం ఆట! రాజులిద్దరి ఈ యుద్ధం నిజంగానే రక్తపాతరహితం, జనరంజకం- వేసవి శలవల్లో సత్కాలక్షేపం, మీ మెదడుకు మంచి మేత కూడా. ఒక్క దెబ్బకే చాలా పిట్టలు. కొట్టండి మరి! మీకు చదరంగం ఆడటం రాకపోతే, వచ్చిన వాళ్ళనడిగి నేర్చుకోండి!



కొత్తపల్లి మే 2009

# నీడను ఇచ్చే తరులు

నీడను ఇచ్చే తరులు గానం: పోతులయ్య సమూహం, ప్రకృతిబడి, చెన్నే కొత్తపల్లి, అనంతపురం జిల్లా.



నీడను ఇచ్చే తరులూ-నింగిని తాకే గిరులూ
జల జల పారే ఝురులూ-తళ తళ విరిసే విరులు
అన్నీ ఉన్న ఈ లోకం-అందమైన ఒక నాకం

వెలుగును ఇచ్చే సూర్యుడు-వెన్నెలనిచ్చే చంద్రుడు

# కోడిపిల్ల

గానం: నందన, మూడవతరగతి, టింబక్టు బడి, అనంతపురం జిల్లా.

సేకరణ: నితిన్ గోపాల్, మూడవ తరగతి, లింగారావుపాలెం, గుంటూరు జిల్లా.



కోడి పిల్ల కోడి పిల్ల
ముద్దుగుంటది

ముట్టుకుంటె పట్టుకుంటె
మెత్తగుంటది

గింజలేసి పెంచితే
పెద్దదౌతది

పెద్దదై పెద్దదై
గుడ్డు పెడతది

గుడ్డు తింటె బాలలకు
బలం వస్తది

తల్లి పొట్టకింద పొదిగితె
పిల్లౌతది!





# రైతు నాగలి- కమ్మరి నాగలి

’పని చేయటం అనేది డబ్బులకోసం’ అని నమ్మమంటుంది నేటి సమాజం. అయితే పనికి అనేక పార్శ్వాలున్నాయి- మనిషికి గాలీ, నీరూ, తిండీ, గుడ్డా ఎలా అవసరమో, పనీ అంతే అవసరం. శ్రమలోని గొప్పతనాన్ని ఇంకా గొప్పగా చెబుతున్నది, ఈ చిన్న కథ.

సేకరణ: పి. కావేరి, మదర్ థెరీసా బాలల సంఘం, శ్యాపురం, రొద్దం మండలం.

ఒక ఊరిలో ఒక కమ్మరి ఉండేవాడు. అతను ఒకసారి, ఒకే కొలిమిలో రెండు మంచి నాగళ్లను తయారుచేశాడు.

ఒకనాడు ఒక రైతు, నాగలి కావాలంటూ కమ్మరి దగ్గరికి వచ్చాడు. కమ్మరి తన దగ్గరున్న రెండు నాగళ్ళనూ రైతుకు చూపించాడు. అంతలోనే ఒక నాగలి మాట్లాడింది ఉత్సాహంగా: "నన్ను తీసుకెళ్ళు ఓ రైతూ! నేను నీకు పొలం దున్ని మంచి పంట పండిస్తాను" అని. రెండో నాగలి ఇష్టం లేనట్లు ముఖం పక్కలు తిప్పుకుని పడుకున్నది. సహజంగానే ఆ రైతు మొదటి నాగలిని కొనుక్కున్నాడు. రెండవ నాగలి కమ్మరి దగ్గరే మిగిలిపోయింది.

కొంత కాలం గడిచింది. కమ్మరి నాగలి అక్కడే పడిఉంది. దాన్ని వేరే ఎవ్వరూ తీసుకుపోలేదు. మెల్లగా దానికి తుప్పు పట్టింది.

ఒకసారి రైతు ఏదో పనిపడి, తన నాగలిని తీసుకుని కమ్మరి దగ్గరికి

వచ్చాడు. కమ్మరి నాగలి, రైతు నాగలిని చూడగానే గుర్తుపట్టింది- అది ఇంకా కొత్తదానిలాగే మెరిసిపోతున్నది!




"నేను తుప్పు పట్టిపోయాను.నువ్వేమో నిగనిగలాడుతున్నావు. కారణం ఏమిటి?" అడిగింది కమ్మరి నాగలి.

"నేను ఎప్పుడూ పని చేస్తూ ఉంటాను. అందుకనే మెరుస్తున్నాను. నువ్వు ఏ పనీ చెయ్యకుండా పడి ఉన్నావు. అందుకే తుప్పు పట్టి, ఇలా దుమ్ము కొట్టుకుపోయావు" అని చెప్పింది రైతు నాగలి.

రెండవ నాగలికి అప్పుడు అర్థమయ్యింది శ్రమ విలువ, దాని ఫలితమూ!





మా బుజ్జి బెదరలేదు
ఆ కుక్క భయం లేదు
ఈ పిల్లి భయం లేదు
చెల్లాటలాపలేదు
మరి అదరలేదు బెదరలేదు ఏం చేయాలి?
నేనేం చేయాలి?
|జోలాలీ|

ఎంత ఆడించినా
ఏ జోల పాట పాడినా
ఏడుపాగలేదనీ
పాపను నేను బాదేశాను
చిన్న పాపను నేను బాదేశాను
మా చెల్లి ముఖం చూసి
నా కళ్ల నీళ్లు తిరిగె
ఈ తల్లి రాకపోయె
నాకేమీ తోచదయ్యో!
ఏం చేయాలి?
నేనేం చేయాలి?
|జోలాలీ|

నేనేం చేయాలి?
|జోలాలీ|

అమ్మ రాలేదనీ
ఆటలాగ లేదనీ
బొమ్మ తెచ్చి ఇవ్వనా
నిను బొమ్మతో ఆడించనా
మరి బొమ్మ లేనే లేదు
మన అమ్మ పేదరాలు
మన అయ్య బీదవాడు
చిన గిలక్కాయ లేదు
ఇక బొమ్మనేమి కొంటారు
మరి బొమ్మలేక అమ్మ రాక ఏం చేయాలి?
నేనేం చేయాలి?
|జోలాలీ|

బూచోడొస్తాడనీ
నిను పట్టుకపోతాడనీ
నిను ఎత్తుకు పోతాడనీ
బుజ్జిని నేను బెదిరించాను
చిన్న బుజ్జిని నేను బెదిరించాను
బూచోడు రానే లేదు





# పిల్లి ధైర్యం

బింకం ప్రభావం ఎలా ఉంటుందో ఈ పిల్లుల కథ చదివితే తెలుస్తుంది. పులులు పిల్లులకు భయపడ్డాయట!

రచన: ఎస్. త్రివేణి, తొమ్మిదవ తరగతి, ప్రకృతిబడి, చెన్నే కొత్తపల్లి.

ఒక అడవిలో పులుల కుటుంబం ఒకటి ఉండేది. ఆ కుటుంబసభ్యులు ముగ్గురు: `తండ్రి పులి, తల్లి పులి, పిల్ల పులి'. ఒక సారి తండ్రి పులి ఒక మంచి వేటను ఇంటికి తీసుకొచ్చి తల్లిపులి చేతికిస్తూ, "బాగా బలిసిన ఈ అడవి దున్న మాంసాన్ని మనం వండి తిందాం. మన చంటోడికి అది బాగా నచ్చుతుందనుకుంటున్నాను నేను. దీన్ని చక్కగా వండిపెట్టు"మని చెప్పింది.

తల్లి పులి సరేనని ఆ మాంసం వండింది. అడవంతా వాసనలు ఘుమఘుమలాడాయి. వండిన కూరను మూడు వేరు వేరు పాత్రల్లోకి వడ్డించింది తల్లి పులి. కానీ ఆ కూర ఇంకా చాలా వేడిగా ఉంది. "దీన్ని తినడానికి వీలవ్వటం లేదమ్మా- చాలా వేడిగా ఉంది! కాసేపాగి తింటే బాగుంటుంది" -అన్నది పిల్ల పులి.



"సరే. ఆలోపల మనం అడవిలో అలా తిరిగొద్దాం పదండి" అని తండ్రిపులి వాటిని అడవిలోకి తీసుకెళ్లింది.

ఇంతలో పిల్లుల కుటుంబం ఒకటి, పులుల గుహ వైపుకు వెళ్ళింది. పిల్లుల కుటుంబం కూడా ముగ్గురు సభ్యులదే: 'తండ్రిపిల్లీ, తల్లిపిల్లీ, పిల్లపిల్లి'!

అటు పోయే సరికి, గుహ పరిసరాల్లో అంతా ఒకటే సువాసన! పిల్లుల నోర్లు ఊటబావులయ్యాయి. వెంటనే అవి మూడూ తోకలూపుకుంటూ గుహలోకి పరుగెత్తాయి; అందులో ఉన్న పెద్ద పెద్ద





# జోలాలి

"ఏడుపు పాటల్ని అంగీకరించం" అని ఓ నియమం పెట్టుకున్నాం మేం. ఈ పాటకోసం ఆ నియమాన్ని కొంచెం సడలించాల్సి వచ్చింది. దీన్ని ఇంకా అద్భుతంగా పాడే పెద్దలు మాకు తెలుసు. మీరూ పాడుకొని చూడండి- సామాజిక అసమానతలకు, బాల్యపు హింసకు మధ్య ఉండే సంబందాలు కొంతవరకు అర్థం అవుతాయి:

గానం: బి. కుమారి, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ సెంటర్, చెన్నే కొత్తపల్లి.



జోలాలి పాడాలి
ఈ జోల పాటతో పాపాయి
ఆపాలి నీ  గోల పాపాయి
పొలం నుంచి రమ్మని
పాలిచ్చి పొమ్మని
అమ్మనీ రమ్మని
కాకితో కబురంపాను
నే కాకితో కబురంపాను
ఈ కాకి చేరలేదు
ఆ కబురు అందలేదు
కామందు పంపలేదు
మన అమ్మ రానేలేదు
నువు ఆకలేసి గుక్క పడితే ఏం చేయాలి?

|దళిత|

బాధలూ ఈసడింపులూ - బానిస బతుకుల విముక్తి కోసం
దేశాలెన్నో తిరిగీ తిరిగీ - శాస్త్రాలెన్నో చదివీ చదివీ
|దళిత|

మానవత్వపు విలువలు పెంచి - మతతత్వానికి హద్దులు చెరిపి
నీవు కూర్చిన రాజ్యాంగం - జాతి జనులకు కరదీపం
|దళిత|





పాత్రల పైకి ఎక్కి, కూరను ఆబగా తినసాగాయి. 'ఎంత రుచిగా ఉందో!' అని మెక్కింది పిల్లపిల్లి. 'భలే కమ్మగా వండారు, కదూ? ఇదిగో బిడ్డా, ఇంకొంచెం తిను' అని అందించింది తల్లిపిల్లి. 'చప్పుడు చేయకుండా తినండి మీరు. మనం ఎక్కడున్నామో గుర్తుందా? ఎవరైనా వస్తే ప్రమాదం! త్వరగా కానివ్వండి' అన్నది తండ్రిపిల్లి. అన్నీ కడుపునిండా మాంసం తిని, భుక్తాయాసంతో అక్కడే పడుకున్నాయి కొంచెంసేపు.

అంతలోనే పులులు గుహద్వారం వరకూ వచ్చేశాయి! వాటిని చూడగానే పిల్లులు మూడూ ఒక్క ఉదుటున దూకి పరుగెత్తి, రాళ్ల మాటున నక్కి కూర్చున్నాయి: "అయ్యో! ముందూ వెనకా ఆలోచించకుండా లోపలికొచ్చాశామే! పైగా పులులు వండుకున్న మాంసాన్ని కడుపునిండా తినేశాం. ఇక అవి మనల్ని కనుక్కోవడం ఖాయం. ఈ రోజుతో మనకు మాంసం చెల్లినట్లే!" అన్నది తల్లిపిల్లి బాధగా.

"అమ్మా! ఆ పులులు మనవైపుకే వస్తున్నట్లు లేదూ?!" అన్నది పిల్లపిల్లి, భయపడుతూ.

"మీరేం భయపడకండి. కాసేపు చప్పుడు చేయకుండా ఉండండి." అన్నది తండ్రిపిల్లి బింకంగా.

అప్పటికే బాగా ఆకలిగొన్న పులులు మూడూ నేరుగా పాత్రల దగ్గరికే

పోయాయి. పిల్లులు ఎంత తిన్నా గుండిగలోని మాంసం అస్సలు తరగలేదు.. అవి ఏమాత్రం తినగలవు కనక? ఇక ఆ మిగిలిన మాంసాన్నే పులులు కడుపునిండా తిన్నాయి. కడుపు నిండగానే వాటికి నిద్ర ముంచుకొచ్చింది. త్వరలో అవి నిద్రలోకి జారుకున్నాయి. పిల్లులు మూడూ 'బ్రతుకు జీవుడా' అని అక్కడి నుండి జారుకుని, బయటపడ్డాయి.

ఇక ధైర్యంగా ముందు నడిచింది తండ్రి పిల్లి.

"ఈ పులులు ఒట్టి దద్దమ్మల్లా ఉన్నాయి.. మనం తిన్న సంగతి అవి కనుక్కోలేకపోయాయి కదమ్మా?" అన్నది పిల్లపిల్లి మురిసిపోతూ.

"నిజమే మరి! మనం ఎంత మాంసం తిన్నామో కదా? అయినా అవి ఏ మాత్రం కనుక్కోలేకపోయాయి, చూడు!" అన్నది తల్లి పిల్లి మురిపెంగా.


"అదేం కాదు. మనం తిన్న తరువాత ఆ సంగతి వాటికి తెలీకుండా ఎలా పోతుంది? ఖచ్చితంగా తెలిసే ఉంటుంది, వాటికి. అయినా అవి అర్థం కానట్లు నటించాయంతే. ఎందుకంటే, నిజానికి వాటికి మనం అంటే చాలా భయం! చూడండి- నిద్రపోతున్నట్లు ఎలా నటిస్తున్నాయో ఇప్పుడు?! అన్నది తండ్రి పిల్లి గర్వంగా ముఖం పెట్టి, పెద్దమనిషి మాదిరి!





# దళితవాడలో

గానం: సౌజన్య మరియు అంజలి బృందం.



దళితవాడలో పుట్టావయ్యా - పేదరికంలో పెరిగావయ్యా
బడిలో చివరన చేరావయ్యా - గుడికి దూరంగా నిలిచావయ్యా
|దళిత|

కులతత్వపు ఈ అడ్డు గీతలు - కోటి ప్రశ్నలే లేవనెత్తగా
ఎటు చూసినా అజ్ఞానం - చుట్టూరా అంధకారం

# చిన్నికుక్కా చిన్నికుక్కా

చిన్ని కుక్కా

గానం: సమర, రెండవ తరగతి, ప్రకృతిబడి, చెన్నే కొత్తపల్లి, అనంతపురం జిల్లా.

చిన్ని కుక్కా !చిన్ని కుక్కా!
తింటావా, తింటావా? బిస్కెట్ ముక్క
వేగం వేగం వస్తావా
నాతో దౌడు తీస్తావా?







# నేనెవరు

మనిషన్న తర్వాత తనెవరో తెలుసుకోవాలని పెద్దలు చాలామంది చెబుతుంటారు. రావిశాస్త్రిగారు అలా మొదలు పెట్టిన ఓ చీమ గురించి విపులంగా రాశారు కూడాను, గతంలో! వారి స్మృతిలో, ఈ చిన్ని రచన:

రచన: నారాయణ, కొత్తపల్లి బృందం

ఒకసారి ఒక కుందేలు క్యారెట్లు కొరుక్కుంటూ పోతూంటే దానికో ధర్మ సందేహం కలిగింది. "నేనెవరు?" అని. అది పోయి వాళ్ల అమ్మను అడిగింది: "అమ్మా! నేనెవరు?" అని. "నువ్వు నా బిడ్డవు నాన్నా" అన్నది ఆ తల్లి. కానీ కుందేలు పిల్లకి అది పూర్తి జవాబు కాదనిపించింది.

అందుకని అది పోయి తన స్నేహితుడైన అడవి పిల్లిని అడిగింది: "సరేగానీ ఒరేయ్, నీకు పంది కొక్కుల్ని ఎలా వేటాడాలో తెలుసా? నాకు నిన్ననే నేర్పాడు మా నాన్న!" అన్నది అడవిపిల్లి ఉత్సాహంగా. దానికి తనెవరో తెలుసుకుందామని బొత్తిగా లేదు మరి!

కుందేలు పిల్లకు నిస్పృహ కలిగింది. అది నిరాశగా తల వంచుకొని పోతూంటే దానికో కోయిల ఎదురైంది- పాటలు పాడుకుంటూ. "నేనెవరు?" అని కుందేలు అడిగితే అది సంతోషంగా కూసింది. "నువ్వే నేను, నేనే నువ్వు! నిన్ను నువ్వు నేనంటే, నేను నిన్ను

నిన్నంటా" అని పాడుతూ ఉత్సాహపడిందది.

కుందేలుకి ఆ పాట విని నవ్వొతే వచ్చింది కానీ, తన ప్రశ్నకు సమాధానం మాత్రం దొరకలేదు.



ఆ పైన దానికి ఓ నెమలి ఎదురైంది. వాన గాలి చల్లగా వీస్తూంటే, దూరం నుండి తియ్యగా మట్టి వాసనని మోసుకొస్తుంటే ఆగలేక, అది నాట్యం మొదలెట్టింది. ముఖం చిన్నగా చేసుకొని కుందేలు `నేనెవరు?' అని అడిగింది దాన్ని. నెమలి నవ్వింది. "అరే, ఇది ఆలోచించే సమయం కాదురా, ఆనందించాల్సిన సమయం! చూడు చుట్టూతా, ప్రకృతి ఎంత బాగుందో!? ఇలాంటి సమయం ఎప్పుడూ ఉండదు. సంతోషపు ఘడియల్ని ఆలోచనల్తో వృధా చేసుకోవద్దమ్మా,





# అదిగదిగో కొంగల జంట

అదిగదిగో కొంగల జంట గానం: టి. పవన్, మూడవ తరగతి, టింబక్టు బడి, అనంతపురం జిల్లా.

అదిగదిగో కొంగల జంట
చల్లని నీటిలో ఉన్నాదంట
అందులోనే చేపల మంద
చేపలు ఉన్నాయ్ ఒక వంద
చేపలు ఉన్నాయ్ కొంగల చెంత
కొంగకు దొరకక ఒకటే చింత!



కిలోమీటర్లున్న నోరు మూత పడేలోగా తిరిగి బయటకు వచ్చి నిలబడ్డాడు!

సురస నవ్వి హనుమంతుడిని ఆశీర్వదించింది. "నాకు నిన్ను చూస్తుంటే సంతోషం కలుగుతోంది హనుమాన్! నువ్వు నేను పెట్టిన పరీక్షలో నెగ్గావు. నువ్వు నీ బుద్ధిని ఇంత సునిశితంగా ఉంచుకున్నావంటే నువ్వు తప్పక సీతను కనుగొని, కాపాడగలవు. నీ అన్వేషణ తప్పక ఫలిస్తుంది. వెళ్లిరా నాయనా" అని పంపింది.

సురస ఎవరో కాదు, మన అహంకారమే. అహంకారం ఎంతగానైనా విస్తరించగలదు. అనంతంగా విస్తరించినా దానికి అంతు ఉండదు. ఒకసారి పెరిగిందంటే, దాన్ని తిరిగి తగ్గించటం కష్టం! మన చుట్టూ ఉన్న వాళ్ల అహంకారం పెరిగిపోయినప్పుడు, మనం ఇంకా ఒదగాలి. అలా చెయ్యకపోతే ఆ వైరుధ్యాలు మనల్ని మింగేస్తాయి. కానీ హనుమంతుని మాదిరి, మన మనసూ సూక్ష్మంగా అవుతే, మనల్ని మనం కాపాడుకోవటమే కాదు - అహంకారంతో ఉబ్బిపోయి ఊపిరాడకుండా ఉన్న వారికీ సాయం చేయగలుగుతాం.

అహంకారాన్ని విమర్శించి ఏమీ ప్రయోజనం లేదు - ఎందుకంటే 'పొగరు' అనేది దాని మూల తత్వమే. అహంకారానికి సరైన మందు అణకువే. ఎంతగా విస్తరించిన అహంకారమైనా అణకువ ముందు తల వంచక తప్పదు.





నాట్యంచెయ్ నవ్వుతూ! దా, కావాలంటే నీకు నేను నాట్యం నేర్పిస్తాను!" అన్నది నెమలి, నాట్యం ఆపకుండానే.

కుందేలు చికాకు పడి, `వీళ్లను కాదు, అడగాల్సింది!' అనుకున్నది. "నీళ్లలో నిలబడి నిశ్చలంగా తపస్సు చేసుకొనే కొంగే ఈ ప్రశ్నకు జవాబివ్వగలిగేది." అలా అనుకుని, అది కొంగను వెతుక్కుంటూ పోయింది. అనుకున్నట్టుగానే కొంగ నీళ్లల్లో నిలబడి కనిపించింది దానికి. చాలా సార్లు పిలిస్తే కానీ దాని ఏకాగ్రత తెగలేదు. అప్పుడు కూడా అది కుందేలుకేసి ఓ సారి అలా చూసి, మళ్లీ నీళ్లలోకి చూడటం మొదలుపెట్టింది. కుందేలు చాలాసార్లు అడిగిన తరువాత, అది అన్నది మెల్లగా - "చూడు నాయనా, మనందరం చేపలమే. ఎటొచ్చీ అవి నీళ్లల్లో ఉంటాయి. మనం మాత్రం గాలిలో ఉంటాం. అవి నీళ్లలో తిరుగుతై, మనం గాలిలోనూ, నేలమీదా తిరుగుతాం" అని.

కుందేలుకు ఆ సమాధానమూ తృప్తినివ్వలేదు.

చివరికి అది ఓ ఋషి ఆశ్రమానికి చేరింది. అక్కడ ఋషి కూర్చొని ఏవో ధర్మ గ్రంథాలు చదువుకుంటున్నాడు. "నేనెవరు స్వామీ" అడిగింది కుందేలు చేతులు జోడిస్తూ. "అది కనుక్కునేందుకే నేను ఇన్నేళ్లుగా తపస్సు చేస్తున్నానమ్మా కుందేలూ! నాకు ఇంకా ఈ జీవితం ఏంటో అర్థం కాలేదు" అన్నాడు ఋషి, విచారంగా.

అయితే కుందేలు సంతోషంగా ఎగిరి, నమస్కారాలు పెట్టి, ఉత్సాహంగా ఇంటి వైపుకు పరుగులు తీసింది. దానికి అర్థమైపోయింది- తను వేరెవరో కాదు, తను కుందేలు!" అని.

అడవి మూల నుండి మరికొన్ని క్యారెట్లు పెరుక్కొని తింటూ అది ఉత్సాహంగా అనుకున్నది మళ్లీ మళ్లీ - "నేను కుందేలును! నేను కుందేలును!" అని.





మధ్యంలో లేచి నిలబడింది. "నా అంగీకారం లేకుండా నువ్వు నన్ను దాటిపోలేవు, హనుమాన్! నా నోటిలోకి పోవాల్సిందే, తప్పదు. నేను మళ్లీ నోరు మూసేసే లోపల నువ్వు బయటికి రాగలిగావనుకో, అప్పుడు బ్రతికిపోతావు. లేదా, నీముందు వేలాదిమందికిలాగే నీ జీవితమూ నా పాలౌతుంది!" అన్నది.

హనుమంతుడు సురస నుండి తప్పించుకునే ప్రయత్నం చేశాడు. అన్నాడు 'నాకు చాలా అత్యవసరమైన పని ఉన్నది. సీతమ్మ జాడ కనుక్కోవాలి, కాపాడాలి. నా పని పూర్తవ్వగానే నేను తిరిగివచ్చి నీ నోటిలో ప్రవేశిస్తాను. నిజం నన్ను నమ్ము" అని.

"కుదరదు" అన్నది సురస. "నీకెంత పని ఉన్నా సరే, లేకున్నా సరే. నువ్వు ఇప్పుడే నా నోటిలో ప్రవేశించాలి. నేను నిన్ను ముందుకు పోనివ్వను" అన్నది.

హనుమాన్ కి ఏం చెయ్యాలో అర్థమైంది. "సరే, నీ నోరు తెరు, బాగా" అన్నాడు. సురస రెండు కిలోమీటర్ల బారున నోరు తెరిచింది. హనుమంతుడు నాలుగు కిలోమీటర్ల ఎత్తుకు పెరిగాడు. పోటీగా సురస ఐదు కిలోమీటర్ల వెడల్పున నోరు తెరిచింది. హనుమంతుడు ఇంకో నాలుగు కిలోమీటర్లు పెరిగాడు. సురసకూడ పోటీగా తన నోటిని పదికిలోమీటర్లు చేసింది. మరు క్షణంలో హనుమంతుడు దోమంత చిన్నగా మారిపోయి, సురస నోట్లోకి దూరాడు. పది

నాగుల తల్లి 'సురస' ను పిలిపించారు వాళ్లు. ఆమెను కొండంత పెద్దగా, కోరలతో - భయంకరమైన రాక్షసి మాదిరి క్రూరంగా తయారవమన్నారు. ఆమె అకస్మాత్తుగా సముద్రంలోంచి పైకి లేవాలి. హనుమంతుడి ఎదురుగా నిలబడి అతని శక్తి యుక్తుల్ని పరీక్షించాలి.



సరేనన్నది సురస. భయంకరంగా తయారై, హనుమంతుడి మార్గ





# నేనేం చెయ్యాలి

"కుక్కపిల్లా, అగ్గిపుల్లా, సబ్బుబిళ్ళా- కాదేదీ కవితకనర్హం' అని ఓ పెద్దాయన రాస్తే, 'అదెలా?' అని కోపగించుకున్నారట కొందరు. అప్పుడు వారి శిష్యుడొకడు తలెత్తి, 'కుక్కపిల్ల, అగ్గిపుల్ల, సబ్బుబిళ్ళ' అని ఏకంగా కథలే రాసిపడేశాడు అలవోకగా. ఇది గతం. ఇప్పుడు మంజునాథ్ అదే స్ఫూర్తితో 'నేనేం చెయ్యాలి?' అని రాశాడు. చదవండి, మీరేం చెయ్యాలో మీకు తెలిసిపోతుంది!

రచన: మంజునాథ్, కొత్తపల్లి బృందం.

ఆవులు కాసే రంగన్నకు ఉన్నట్టుండి ఓ సందేహం కలిగింది. "నేనేం చెయ్యాలి?" అని. ఇప్పుడు చేస్తున్న పని సరైనది కాదేమోనన్న అనుమానపు తాలూకు రూపమే ఆ సందేహం.

పక్కనే పచ్చగడ్డి మేస్తున్న ఆవును అడిగాడు రంగన్న "నేనేం చెయ్యాలి?" అని.

"బాగా తినాలి. మంచిగా పాలివ్వాలి. ఇంకా మంచిగా పేడ వెయ్యాలి కూడా" అని చెప్పింది ఆవు.

'ఊహూ, ఇది కాద'నుకున్నాడు రంగన్న. 'ఇది కాకపోతే మరి ఇంకేది?' అని కూడా అనుకున్నాడు.

వెంటనే వెళ్లి ఓ పెద్ద చెట్టును అడిగాడు "నేనేం చేస్తే సరిపోతుందో

చెప్పు?" అని.

"దొరికినప్పుడు దొరికినదాన్ని వీలయినంత బాగా వాడుకోవాలి. ఇంకా వీలయితే దాచుకోవాలి- జాగ్రత్తగా. దొరకనప్పటికి అక్కరకొస్తాది అది. దొరకనప్పుడు దాచుకున్నదాన్ని చక్కగా వాడుకోవాలి. అప్పుడు చింత లేకుండా ఉండొచ్చు. తీసుకోవాలి; ఇవ్వాలి. అలా మనకు మనం మేలుచేసుకోవాలి; ఇతరులకూ మేలు చేయాలి" చెప్పింది చెట్టు ఆలోచించుకుంటున్నట్లు.

"ఏమిటో ఈ చెట్టూ, చెట్టు మాటలూనూ! నాకేమీ అంతుపట్టడం లేదు. నేనేం చెయ్యాలో ఏమో!' అనుకుంటూ వెళ్లి ఈ సారి గాలిని అడిగేశాడు రంగన్న. "నేనేం చెయ్యాలి?" అని.

"పొయ్యే వీలున్న అన్ని చోట్లకూ పోవాలి. అన్నింటినీ చూడాలి. అన్నింటినీ తాకాలి. చల్లగా! మెల్లగా! ఉల్లాసంగా! ఉత్సాహంగా!. రంగన్నా! ఓ రంగన్నా! వెళుతున్నా! నే వెళ్తున్నా!" అంటూ ముందుకు సాగిపోయిందా గాలి తెర.

గాలితెర మోసుకొచ్చిన పూల వాసన రంగన్నకు పూలచెట్లను గుర్తు చేసింది. వెంటనే పూలచెట్ల దగ్గరకు పోయాడు ఆయన.



కొత్తపల్లి మే 2009

# సురస

మూలం: పర్తాప్ అగర్వాల్


తెలుగుసేత: నారాయణ, కొత్తపల్లి బృందం.

సుగ్రీవుడు వానరరాజు. శ్రీ రామునికి సహాయం చేస్తానని తాను ఇచ్చిన మాట ప్రకారం ఆయన వానర సైన్యాన్ని సీతామాత జాడ కనుగొనడం కోసం పంపాడు. తన సైన్యాన్ని నాలుగు భాగాలుగా చేసి ఒక్కో భాగాన్ని ఒక్కో దిక్కుకు పొమ్మన్నాడు. అలా దక్షిణం దిక్కున వెతికేందుకు వెళ్లిన సేనలో హనుమంతుడొకడు.

హనుమంతుడు బలశాలి, తెలివైన వాడూ, అంకితభావం కలవాడు కూడానూ. అందరూ అనుకున్నారు ముందుగానే - సీతమ్మను హనుమంతుడే వెతికి పట్టుకుంటాడని. శ్రీ రాముడైతే తన ఉంగరాన్ని సీతమ్మకు గుర్తుగా చూపమని ముందుగానే హనుమంతుని చేతిలో పెట్టాడు.

చివరికి హనుమంతుడు దక్షిణం దిక్కున సముద్రాన్ని ఎగిరి దాటి, నూరు యోజనాల అవతల ఉన్న లంకలో సీతమ్మను వెతకాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆకాశంలో దేవతలంతా ఆయన్ని గమనిస్తున్నారు 'హనుమంతుడు పనిని సాధించగల్గుతాడా? దానికి కావలిసిన పట్టుదలా, చాతుర్యము, బుద్ధికుశలతా, శారీరక శక్తీ ఉన్నాయా, అతనికి? పరీక్షించాల్సిందే' అనుకున్నారు దేవతలు.

గుర్తిస్తుంటారు. కొందరు పువ్వుల్ని అర్పిస్తారు, కొందరు వంగి నమస్కరిస్తారు; చాలా మంది తీపి వస్తువులిస్తారు. ఆ శుద్ధత్వాన్ని అనుభూతిలోకి తెచ్చుకునేందుకు కొందరు విగ్రహాన్ని ముట్టి చూస్తుంటారు. దూర దేశాలనుండి వచ్చిన సందర్శకులు కొందరైతే బుద్ధుని పాదాలను ముద్దుపెట్టుకున్నారు. మీరు బుద్ధునిపై ఉమ్మివేశారు... ఇవన్నీ బుద్ధున్ని గుర్తించటంలోని వేరువేరు మార్గాలు. మీరు మీ పద్ధతిలో బుద్ధ భగవానుడిని గుర్తించారు" అన్నాడు.




సందర్శకుడు వెనక్కు పరిగెత్తి విగ్రహం ముందు సాగిలపడ్డాడు. తన దుశ్చర్యను క్షమించమని మనసారా వేడుకున్నాడు.








తమపైని పూగుత్తులు పిల్ల గాలికి అటూ ఇటూ ఊగుతుంటే తమవంతుగా తాము సంతోషంగా తలలూపుతున్నాయి పూల మొక్కలు. చూస్తుంటే అవన్నీ నిజంగా పూలను

ఉయ్యాలలూపుతున్నట్లే ఉంది. రంగన్న రాకను గమనించి, పూలన్నీ తమ గుభాళింపు నవ్వులతో స్వాగతం చెప్పాయి అతనికి.

"పువ్వుల్లారా! పువ్వుల్లారా! మీరైనా చెప్పండి, నేనేం చేస్తే సరిపోతుందో?" అని అడిగాడు రంగన్న వాటిని.

"నవ్వు, రంగన్నా, నవ్వు! సంతోషంగా నవ్వు!! వచ్చే వాళ్లకు హాయ్! హాయ్!. పొయ్యే వాళ్ళకు బయ్ బయ్!! నవ్వు, రంగన్నా, నవ్వాలి! అదీ.. అలా నవ్వాలి!' అని పువ్వులు గట్టిగా నవ్వాయి.

అవి అట్లా నవ్వుతుంటే, రంగన్నకు కూడా నవ్వు వచ్చింది. ఆ నవ్వు మోసుకొచ్చిన సంతోషంతో అతనిలోని సందేహాలన్నీ పటాపంచలయ్యాయి!

ఇక అతను సంతోషంగా నవ్వుకుంటూ ఆవులు కాసుకోవడానికి వెళ్ళిపోయాడు.





# గుర్తించే పద్ధతి

మూలం: పర్తాప్ అగర్వాల్, స్టోరీస్ ఫర్ ఎ డాటర్.

తెలుగు సేత: నారాయణ, కొత్తపల్లి బృందం.

ఒక బౌద్ధారామాన్ని చూసేందుకు ఒకసారి ఒక సందర్శకుడు వచ్చాడు. అక్కడి సన్యాసి ఒకాయన అతనికి అక్కడి విశేషాల్ని పరిచయం చేస్తున్నాడు. తిరుగుతూ తిరుగుతూ వాళ్ళిద్దరూ ఒక బుద్ధ విగ్రహం దగ్గరికి వచ్చారు. ఆ విగ్రహం ఎంత పురాతనమైనదో, దాన్ని చెక్కిన శిల్పులు ఎవరో- వివరిస్తున్నాడు సన్యాసి. చూడవచ్చిన సందర్శకుడు ఆగి, అంతా విని, అకస్మాత్తుగా విగ్రహం మీద ఉమ్మివేశాడు!

సన్యాసి అతనిపై కోపగించుకోలేదు సరికదా, కనీసం 'అది తప్పు' అని కూడా అనలేదు. -ఉత్సాహంగా ముందుకు సాగాడు; ఎదురయ్యే విశేషాల్ని ఎప్పటిమాదిరే వివరిస్తూ పోయాడు. అయితే వాళ్లు ముందుకు పోతున్న కొద్దీ సందర్శకునికే అసౌకర్యంగానూ, మనసంతా అలజడిగానూ అనిపించసాగింది. సగం దూరం వెళ్లేసరికి అతను ఇక భరించలేకపోయాడు. సన్యాసిని నిలబెట్టి, 'తాను చేసిన దుష్కార్యానికి అతను ఎందుకు స్పందించలేదు?' అని అడిగాడు.

సన్యాసి చిరునవ్వు నవ్వి, చెప్పాడు: "నేను దేనికి స్పందించాలి? ఈ విగ్రహం దగ్గరికి రాగానే ఇక్కడికి వచ్చే సందర్శకులందరూ బుద్ధుడిని

కొడుకెంతో వాడూ అంతే!" అని, ఇంకా ముగించకుండానే బిగ్గరగా ఏడుపులంకించుకున్నది చాకలామె.

ఎంతో మర్యాదగాను, గౌరవంగాను వచ్చిన జనాలంతా సిగ్గుపడి, వీలైనంత నిశ్శబ్దంగా ఎక్కడివాళ్లక్కడికి జారుకున్నారు.

మంత్రిగారు రాజమహలుకు రాగానే రాజుగారి కాళ్లమీద పడ్డాడు. ముందుగా అభయం పుచ్చుకొని, ఆ తర్వాతగానీ రాజుగారికి వాస్తవమేంటో చెప్పలేదు: "సభికులందరినీ అంతగా ఏడిపించిన గంధర్వసేన్ మరెవరో కాదు, ఒక చాకలామె పెంపుడు గాడిద!" అన్న సంగతి తెలుసుకొని అందరూ నాలుకలు వెళ్లబెట్టారు. రాజుగారు మంత్రిని కోప్పడ్డారు, కానీ సహృదయంతో క్షమించారు కూడాను.

సంగతి రాణివాసం చేరేసరికి రాణులంతా కడుపుబ్బ నవ్వారు. రాజుగార్ల గురించీ, రాజోద్యోగుల తెలివితేటల గురించి వెటకారంగా ఎన్నో పాటలు పాడుకొని సంతోషపడ్డారు. నవ్వీనవ్వీ వాళ్ల పక్కటెముకలు నొచ్చాయి!





# మక్కా వరకూ చూడగల ముల్లా

అస్సామీ జానపద కథ

ఏ.కె. రామానుజన్

తెలుగుసేత: నారాయణ, కొత్తపల్లి బృందం


ఒకసారి ఒక ముల్లాగారిని శ్రద్ధేయులైన దంపతులు ఒకరు తమ ఇంటికి భోజనానికి ఆహ్వానించారు. ముల్లాగారు వాళ్ల దగ్గర తన గొప్పను ప్రదర్శింపదలచారు. వాళ్ల ఇంటి గడపనెక్కారో లేదో, ముల్లాగారు నాటకీయంగా అకస్మాత్తుగా ఆగిపోయారు. కళ్లుమూసుకొని, తలపైకెత్తి, కొంచెంసేపు నిలబడిపోయి, ''ఛ,ఛ,ష్హూ,ఫో! అని అరిచారు ఏదో జంతువును తరుముతున్నట్లు.

ఆపైన కళ్లు తెరచి మామూలుగా లోనికి వచ్చిన ముల్లాగారిని, ఆయన ఆశించినట్లుగానే, యజమాని, "మీరెందుకు అలా అరిచారు?" అని అడిగాడు.

ముల్లాగారు చెప్పారు, "ఇప్పుడే ఓ కుక్క మక్కాలోని పవిత్ర కాబాలోకి దూరబోతుండటం చూశాను నేను. అందుకని నేను ఆగి వెంటనే దాన్ని తరిమివేయవలసి వచ్చింది," అని.

వేలకొలది మైళ్లదూరంలో ఉన్న మక్కాలో ఏం జరుగుతోందో చూడగల అద్భుత మహిమాన్వితుడైన ముల్లాగారు తమ ఇంటిని

పావనం చేసినందుకు యజమాని చాలా సంతోషపడ్డాడు.



కానీ ఇంటి యజమానురాలికి మాత్రం ముల్లాగారి మాటలు మింగుడుపడలేదు. అందుకని ఆవిడ ముల్లాగారికి వడ్డించేటప్పుడు, ప్లేటులో ముందుగా కూరవేసి, దానిపైన, పూర్తిగా కప్పిపెడుతూ,





ఇక వెంటనే మంత్రి, సేనాపతి ఇద్దరూ సైనికాధికారి దగ్గరికి పరుగెత్తారు. "ఒరే, నువ్వు ఏడ్చిన గంధర్వసేన్ గారు ఎవరురా?", అంటూ. అయ్యా, గంధర్వ సేన్ ఎవరో, ఏంటో నేను మీకేమీ చెప్పలేను. అయితే నా భార్య ఆయన మృతి కారణంగా ఏడుస్తూంటే, నేను తట్టుకోలేక పోయాను. వెంటనే ఆ సంగతిని మీకు తెలియజేశాను. దు:ఖం, సంతోషం ఒకరి నుండి ఒకరికి సంక్రమిస్తాయి. నా భార్య ఏడుస్తూంటే నాకూ ఏడుపు వచ్చింది" అన్నాడు సైనికాధికారి.

వెంటనే ముగ్గరూ కలిసి సైనికాధికారి భార్య దగ్గరికి వెళ్లారు. మృతి చెందిన గంధర్వసేన్ ఎవరో ఖచ్చితంగా ఆమెకూ తెలీదుట. క్రితం రోజున ఆమె చెరువుకు స్నానానికని వెళ్లిందట. అక్కడ చాకలామె నా గంధర్వ సేన్ ఇక లేడు, నేనేం చేసేదిరో!" అని గుండెలవిసేటట్లు ఏడుస్తుంటే చూసి తనకూ కళ్ల నీళ్లు ఆగలేదట.

ఇక అందరూ కలిసి చాకలామె ఇంటికి తరలివెళ్లారు. "ఉదయం అంత బిగ్గరగా ఏడిపించిన గంధర్వసేన్ ఎవరు? నీకేమవుతారు?" అని అడిగారామెను.

"అయ్యో! నా దురదృష్టాన్ని ఏమని చెప్పుకోను?" అని మళ్లీ ఏడుపు మొదలు పెట్టింది చాకలామె. "నా హృదయం ఇంకా వాడికోసం అల్లాడుతూనే ఉంది. నా కెంతో ఇష్టమైన గాడిద, వాడు. నాకు నా

నేరుగా రాజుగారి దగ్గరికి పోయింది. "మేమందరం సంతాపం ప్రకటిస్తున్న గంధర్వ సేన్ గారు మీకేమవుతారు?" అని అడిగింది.

రాజుగారి దగ్గర ఆ ప్రశ్నకు సమాధానం లేదు! అందువలన ఆయన కొంచెం కలవరపడుతూ మంత్రి గారిని పిలిచి గంధర్వసేన్ ఎవరని అడిగారు. "క్షమించాలి, మహారాజా!" అన్నాడు మంత్రిగారు- "ఈ సేవకుడికి గంధర్వ సేన్ ఎవరో నిజంగా తెలీలేదు. అయితే సేనాపతి ఏడుస్తూ గంధర్వ సేనుడు చనిపోయాడనటంతో, బహుశ ఆయన ఎవరో గొప్పవాడే అయి ఉంటాడని, సేనానికి తోడుగా తానూ ఏడ్చాడు!" అని విన్నవించుకున్నాడు భయంగా.

"మూర్ఖుడా, ఫో! పోయి వెంటనే చనిపోయిన గంధర్వసేన్ ఎవరో కనుక్కొనిరా" అని గర్జించాడు మహారాజు చికాకుపడుతూ. బ్రతికిందే చాలుననుకున్న మంత్రిగారు ఆగకుండా పరుగెత్తి సేనానిని నిలదీశారు- "గంధర్వసేన్ ఎవరు?" అని.

సేనాని మంత్రిగారి ముఖంకేసి ఖాళీగా చూస్తూ నిలబడ్డాడు కొంత సేపు. తదుపరి అన్నాడు "అయ్యా, కీర్తిశేషులు గంధర్వసేన్ గారు ఎవరో నాకు తెలీదు. కానీ సైనికాధికారి ఆయన చనిపోయారన్న వార్తను మోసుకొని వచ్చి భోరు భోరున ఏడవటంతో, నేనూ కంట తడి పెట్టాను, వెంటనే మంత్రిగారికి ఆ కబురును అందేటట్లు చేశాను!" అని.





అన్నం పెట్టుకొని తీసుకువచ్చింది. మిగిలిన వాళ్లందరి ప్లేట్లలోనూ కూర ఉంది - తన కంచంలో తప్ప!

దిక్కులు చూస్తున్న ముల్లాగారిని గడుసు యజమానురాలు అడిగింది - `మీకేమన్నాకావాలా, ముల్లాగారూ?' అని.

"నా కంచంలో కూరే లేదు" అన్నాడు ముల్లాగారు.

"మీరు మక్కా వరకు చూడగలరటనే?! మరి మీ ముందున్న కంచంలోనే- అన్నం క్రింద ఏముందో- ఆమాత్రం కనుక్కోలేరా? అన్నది యజమానమ్మ!

# గంధర్వసేన్ ఇక లేరు

బెంగాలీ జానపద కథ

సేకరణ: ఎ.కె.రామానుజన్

తెలుగుసేత: నారాయణ, కొత్తపల్లి బృందం.


ఒకనాడు రాజుగారు కొలువుతీరి ఉండగా మంత్రిగారు విషాద భరిత వదనంతో కంగారుగా లోనికి ప్రవేశించారు. ఆయన కళ్ల నిండా కన్నీరు నిండి ఉన్నింది. `ఎందుకలా దు:ఖిస్తున్నారు?' అని రాజుగారు అడిగిన మీదట, మంత్రిగారు సాష్టాంగ నమస్కారం చేసి, చెప్పారు ఏడుస్తూనే - "మహారాజా, ప్రభూ! గంధర్వసేన్ మరి లేడు" అని. ఆ మట వినగానే రాజుగారు నిర్ఘాంతపోయారు. కళ్లలో నీరు ఉబికిరాగా గంభీరంగా అరిచారు _ "అయ్యో, భగవంతుడా, గందర్వసేన్ మరణమా!" అని. వెంటనే ఆయన సభను మరునాటికి వాయిదా వేస్తూ, దేశ మంతటా 41 రోజుల సంతాపం ప్రకటించారు.

ఆనాడు రాణివాసానికి వెళ్లే సమయానికి రాజుగారు ఇంకా రోదిస్తూనే ఉన్నారు. రాణులు ఆయన శోకానికి కారణం అడిగితే , గద్గద స్వరంతో ఆయన గందర్వ సేన్ మరణ వార్తను ప్రకటించారు. దాంతో రాణులందరూ బిగ్గరగా రోదించడం మొదలుపెట్టారు. త్వరలోనే రాణివాసమంతా గుండెలు బాదుకుంటూ ఏడిచే మహిళలతో





నిండిపోయింది.



పట్టపురాణికి ఒక సేవకురాలు ఉండేది. ఆ పిల్లకు విషయం సరిగా అర్థంకాలేదు. ఆమె మహారాణి వద్దకు పోయి, "మహారాణీ! అందరూ ఎందుకు ఏడుస్తున్నారు?' అని అడిగింది. మహారాణి నిట్టూర్చి, "అయ్యో, ఏం చెప్పను, గంధర్వ సేన్ ఇక లేరట!" అన్నది. "మహారాజు గారికి గంధర్వ సేన్ ఏమవుతారు?" అని అడిగింది ఆ పిల్ల. "అయ్యో, ఆ సంగతి నిజంగా నాకు తెలీదు అని, మహారాణి